'పల్లా' ఎన్నికల ఖర్చుకు విరాళాలు అందజేత

బీఆర్ఎస్ గెలుపులో మేము సైతం అంటూ ముందుకు వస్తున్న ప్రజలు

పల్లాకు రూ.5వేలు అందజేస్తున్న వనమాల రమేశ్

జనగామ, నవంబర్ 01 (నమస్తే తెలంగాణ) : జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రచారానికి నియోజకవర్గంలో అపూర్వ స్పందన వస్తోంది. గులాబీపార్టీ గెలుపులో తాము సైతం అంటూ పేద, మధ్యతరగతి ప్రజలు, చిరు ఉద్యోగులు సైతం ముందుకు వస్తున్నారు. కారుకు ఓటేయాలి.. పల్లా సారు గెలవాలి.. కేసీఆర్ సర్కారు రావాలని ఆకాంక్షిస్తూ అభ్యర్థి ఎన్నికల ఖర్చులో తాము కూడా భాగస్వాములం అవుతామని విరాళాలు ఇచ్చేందుకు పోటీ పడుతున్నారు. మొన్న నర్మెట మండలం మచ్చుపాడ్‌కు చెందిన దివ్యాంగుడు తన పింఛన్ డబ్బులు రూ.4వేలు, బచ్చన్నపేట మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పోచన్నపేటకు చెందిన ఖర్షిద్‌జానీ మహిళ, అదే గ్రామానికి చెందిన వృద్ధుడు రాజిరెడ్డి రూ.100 ఎన్నికల నామినేషన్ ఖర్చుల కోసం పల్లాకు అందజేశారు. తాజాగా బుధవారం జనగామ పట్టణంలోని 4వ వార్డుకు చెందిన జూకంటి యాదగిరి రూ.2వేలు, వనమాల రమేశ్ రూ.5వేలు ఎన్నికల ఖర్చు కోసం అందజేశారు. గ్రామాలు, పట్టణ వార్డుల్లో సామాన్యుల నుంచి వస్తున్న స్పందన చూసి అభ్యర్థి పల్లా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఉడుతా భక్తిగా తనకు ఆర్థికంగా విరాళాలు అందజేస్తున్న ప్రజలకు ఎల్లవేళలా సేవ చేస్తానని, అందుకే రాజకీయాల్లోకి వచ్చానంటూ అందరి సహకారం మరువలేనని వారికి కృతజ్ఞతలు చెప్పారు.

ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

పాన్నాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న పార్టీ శ్రేణులు

ప్రచార రథాలు సిద్ధం

- క్యాంపు కార్యాలయంలో ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా
- పాన్నాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రథాన్ని ప్రారంభించిన నేతలు

జనగామ, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ) : గులాబీ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించేందుకు వీలుగా పార్టీ రథాలు సిద్ధమయ్యాయి. జనగామ నియోజకవర్గంలో ఊరూరా.. వాడవాడలా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం సిద్ధం చేసిన రథాలను బుధవారం ఆయన నివాసంలో అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి నియోజకవర్గ నేలతో కలిసి పూజలు చేసి జెండా ఊపి ప్రారంభించారు. ప్రజల్లోకి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో మరోమారు బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జనగామ నియోజకవర్గంలో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార వాహనాన్ని పార్టీ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, వకులభరణం నర్సయ్య పంతులు, బూరిగే గురువయ్యగౌడ్, నాగమల్ల శ్రీనివాస్, సర్పంచ్ బుర్ర శ్రీనుగౌడ్, ఎండీ మాజీద్, కుర్రపాటి మధు, సుల్తాన్ గోవిందర్‌రెడ్డి, సౌడ మహేశ్, లక్ష్మణ్, ఎండీ ఫయాజ్, మడురి రాజు, పరశురాములు ప్రారంభించారు.

వాహన తనిఖీలు

బచ్చన్నపేట, నవంబర్ 1 : మండలంలోని కొన్నె రహదారిలో ఎస్సై సతీశ్ ఆధ్వర్యంలో బుధవారం పోలీసులు పారా మిలిటరీ బలగాలతో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో వాహన తనిఖీలను మమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై సతీశ్ తెలిపారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పారా మిలటరీ బలగాలు

ఆశీర్వదించండి..మీ రుణం తీర్చుకుంటా

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

సీఎం కేసీఆర్ కారు గుర్తుకే ఓటేస్తానని పల్లాకు మాటిస్తున్న వృద్ధురాలు

జనగామ చౌరస్తా, నవంబర్ 1 : 'మీ పెద్ద మనసుతో నన్ను ఆశీర్వదించండి.. ఈ ప్రాంతాన్ని సమగ్రాభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా'అని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఓటర్లను కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ, వారి మద్దతు కాంక్షిస్తూ కారు గుర్తుకు ఓటేయమని ప్రజలను అభ్యర్థించారు. ముందుగా రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం ప్రచారంలో పాల్గొన్న ఆయనకు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తూ దేశంలో నంబర్ వన్ సీఎంగా ఖ్యాతి గడించారని తెలిపారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ మూడోసారి ఘన విజయం సాధిస్తుందని చెప్పారు. తనను అధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించాలన్నారు. ''మీరంతా ఆశీర్వదిస్తే సిద్దిపేట, గజ్వేల్ తరహాలో జనగామను కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా''అని పల్లా ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ప్రచార రథాలకు పల్లా ప్రత్యేక పూజలు చేసి వాటిని ప్రారంభించారు.

పార్టీలో చేరిన బీజేపీ నాయకులకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

ఎమ్మెల్యే అభ్యర్థి 'పల్లా'

బచ్చన్నపేట నవంబర్ 1 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బీజేపీ నుంచి సుమారు 50మందికిపైగా బుధవారం పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. దుబ్బకుంట పల్లి సర్పంచ్ ముక్కెర కరుణాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాపాక రాజు, కొడవటూర్ ఎంపీటీసీ నీల శైలజారమేశ్‌తోపాటు పార్టీలో చేరిన నాయకులకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పల్లా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం దేశానికే ఆదర్శమన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, బీఆర్ఎస్ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో బండకింది చంద్రం, దాసరి కనకవ్వ, సత్తయ్య శ్రీలత, కొంతం స్వామి, దండు యాదయ్య, దాసరి మల్లయ్య, బడగోలు నర్సింహారెడ్డి, మల్లేశ్, బుట్టి రెడ్డి కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, దా సరి రాజు, నీలం సిద్ధులు, బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కన్నెబోయినగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

నర్మెట, నవంబర్ 1 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం నర్మెట, కన్నెబోయినగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎండీ ముజామిల్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో వెంకటయ్య, ఏఈవో కన్నయ్య, సుంకరి జగదీశ్, ప్రజ్ఞపురం మల్లయ్య, వేముల శివకుమార్, ముక్కెర సురేశ్, ఐలేని కేశవరెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి : సీఐ సాయి రమణ

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సాయి రమణ

నర్మెట, నవంబర్ 1 : ఎన్నికల నిబంధనలను రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు తప్పకుండా పాటించాలని నర్మెట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాయి రమణ తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో ఎన్నికల నిబంధనలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ సాయిరమణ మాట్లాడుతూ ఎవరైనా ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీల ప్రచారాలతోపాటు ప్రతీది ఎన్నికల అధికారులు గమనిస్తున్నారని, వీడియోలు, ఫొటోలు తప్పక ఉంటాయని తెలిపారు. ప్రచార రథంతోపాటు వాహనాలకు అనుమతులు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఖాజానయీమోద్దీన్, ఏఈ ప్రదీప్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, బీఆర్ఎస్ నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రామిని శివరాజ్, సర్పంచులు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, నర్ర వెంకటరమణారెడ్డి, లకావత్ కిరణ్, జాల శ్వేతాకిషన్, మార్కెట్ డైరెక్టర్ బావండ్లపల్లి రాజు, నాయకులు పగడాల నర్సయ్య, ముప్పిడి ప్రతాప్, గద్దల విజయ్, నక్కల రవి, జినుక రవీందర్, సిరిగిరి నర్సయ్య, బైరగోని మోహన్ పాల్గొన్నారు.

నేడు మండలంలో పల్లా ప్రచారం

- పెద్దసంఖ్యలో కార్యకర్తలు హాజరుకావాలి
- పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి, రేఖ

జనగామ రూరల్, నవంబర్ 1: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని మండల పార్టీ అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు చినబోయిన రేఖ తెలిపారు. గురువారం ఉదయం 8గంటలకు పెంబర్తి, 10గంటలకు ఎల్లంల, 11:30గంటలకు సిద్దెంకి, 12:30గంటలకు పెద్దరాంచర్ల, సాయంత్రం 3గంటలకు ఓబుల్ కేశ్వాపూర్, 4గంటలకు పసరమడ్ల, 5 గంటలకు శామీర్‌పేట గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ప ల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పల్లాతోపాటు రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ విభాగాల నాయకులు హాజరవుతారని తెలిపారు.

మహిళలతో మాట్లాడుతున్న మహిళా అధ్యక్షురాలు రేఖ

SVS GROUP OF INSTITUTIONS
HANAMKONDA, TS - 506 015.
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTU Hyderabad)
Phone No. 9391949237
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH, Hyderabad)
TSICET 2023-24 SPOT ADMISSIONS
Applications are invited from the eligible candidates, who have not yet taken admission into M.B.A. Course, The Vacant Seats will be filled as per the guidelines given by The Convenor, TSICET-2023. Eligible candidates should attend the spot admission along with all relevant original certificates on 04/11/2023 at 10:30 AM.
Date: 01/11/2023
Sd/- Secretary